మంచిచేసిన ప్రభుత్వానికి మద్దతిద్దాం

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు
- ప్రచారానికి అనూహ్య స్పందన

కవిటి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేసిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస అసెంబ్లీ, శ్రీకాకుళం ఎంపీ నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తరఫున పలు గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. కవిటి మండలం సీహెచ్ కపాసుకుద్ది పంచాయతీ పరిధి కొరికానపుట్టుగ, ముత్యాలపేట, వడ్డిపుట్టుగ, రామ్ నగర్, కె.కాపాసుకుద్ది గ్రామాల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి పిరియా విజయ ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి ఇంటింటి ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం పాడిపంటలతో సస్యశ్యామలం అయిందన్నారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, ఏఎంసీ చైర్మన్ ఎస్.బాబూరావు, సర్పంచ్ కాయ దమయంతి, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తడక పార్వతి, పులకల శ్రీరాములు, బి.శ్రీరామ్‌ప్రసాద్, పూడి నీలాచలం, పాండవ శేఖర్, ఎన్ని అశోక్ ఉన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు


కవిటి: ముత్యాలపేటలో పిరియా విజయ ప్రచారం

ఇంటింటా ప్రచారం సాగించారు. పాయితారి, కీర్తిపురం గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సంక్షేమ రాజ్యం కావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు యు.నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, సర్పంచ్‌లు వలపల రంజిత, సంతోష్ మండలా, లలితా ప్రియా నాయక్, బూత్ కన్వీనర్ రాంపత్ని చిట్టిబాబు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, గండుమహాపాత్రో, ఇసురు యాధవరావు, ఆశి కృష్ణారెడ్డి, బొబ్బిలి దేవరాజు, కాళ్ల దేవరాజు ఉన్నారు.

కంచిలి: ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయలను గెలిపించాలని నందిగాం ఎంపీపీ నడుకూరి శ్రీరామమూర్తి కోరారు. ఆయన తన అనుచరులతో కలిసి కంచిలి మండలంలోని కత్తివరం, చిన్నకొజ్జిరియా, పెద్దకొజ్జిరియా, మండపల్లి, బంజిరి నారాయణపురం, కుత్తుం గ్రామాల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం చేశారు.

కోటబొమ్మాళి: కురుడు పంచాయతీలో నాయకులు ప్రచారం చేశారు. టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.


ఇచ్ఛాపురం రూరల్: కీర్తిపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

నందిగాం: అన్నాపురం గ్రామంలో పార్టీ అభ్యర్థుల తరఫున నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వైఎస్సార్‌సీపీకి మరో అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 6, 10, 11, 12 వార్డుల్లో పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, ప్రచార విభాగ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఆదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన డిల్లి, రాంజీ, వార్డు కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, పి.మధుమూర్తి, బి.జగన్, పి.తేజేశ్వరరావు, ప్రదీప్, పార్టీ నాయకులు పిలక సంతు, పరపటి కోటిరెడ్డి, చాట్ల తిరుపతి, బుడ్డెపు త్రినాథ్, దక్కత లోకనాథం, నీలాపు డిల్లి, పిలక విజయ్‌భాస్కర్, కాళ్ల సత్యం, తేజ, నారాయణ, కిరణ్‌బెహర, రవిబెహర, ఆశీ శ్రీను, కరణాకర్ చౌదరి, ఎండీ షఫీ, చాట్ల తులసీదాస్‌రెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

సోంపేట: సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి పిరియా విజయ అన్నారు. జింకిభద్ర సచివాలయం పరిధిలో ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోదతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. నందిగాం ఎంపీపీ ఎస్.శ్రీరాములు, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రొతు విశ్వనాథం, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, సర్పంచ్‌లు తడక జోగారావు, తామాడ పద్మావతి, పార్టీ నాయకులు సాహుకారి జాని, బత్తుల శంకర్, పాతిన బైరాగి ఉన్నారు.


కవిటి: కె.కపాసుకుద్దిలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ, నర్తు రామారావు తదితరులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి రెండో వార్డు కోసంగిపురం, నెమలినారాయణపురం గ్రామాల్లో మంత్రి సీదిరి అప్పలరాజు తరఫున నాయకులు ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. రెండో వార్డు ఇన్‌చార్జి బడగల బల్లయ్యనాయుడు, పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, వైకుంఠరావు ఉన్నారు.

పలాస: రెంటికోట, రెంటికోట కాలనీ, కాంట్రగడ గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మండల కమిటీ నాయకులు పైల చిట్టిబాబు, దువ్వాడ రవి, బమ్మిడి దుర్యోధనరావు, శాసనపురి తిరుమలరావు, చింతాడ మాధవరావు ఉన్నారు.

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ భైరివీధి, ఆదిఆంధ్రావీధుల్లో ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ నిర్వహించారు. పింఛన్‌దారులకు చంద్రబాబు చేసిన కుట్రలను ప్రజలకు వివరించారు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, మండల అధ్యక్షుడు కె.అజయ్, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, సర్పంచ్ జి.సుజాత, ఎంపీటీసీ సభ్యులు పి.హేమలత, కె.పార్వతి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సత్యం, సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంత్‌రెడ్డి, నాయకులు దేవాది గోపి, టి.లోకేశ్వరరావు, డి.మదీన్, వైకుంఠరావు, వై.వెంకట్రావు, చిన్నారావు, శ్యామలరావు, ఎస్.దాలయ్య, జె.ధర్మారావు, హేమసుందర్, చలపాకుల చంటి, చింతాడ గణపతి, పి.చంటి ఉన్నారు.


కంచిలి: బంజిరి నారాయణపురంలో ప్రచారం చేస్తున్న నందిగాం ఎంపీపీ శ్రీరామమూర్తి తదితరులు


కోటబొమ్మాళి: కురుడులో ప్రచారం చేస్తున్న నాయకులు


నందిగాం: అన్నాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు


ఇచ్ఛాపురం: ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి


సోంపేట: జింకిభద్రలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ, ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు


కాశీబుగ్గ: కోసంగిపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు


పలాస: రెంటికోటలో ప్రచారం చేస్తున్న నాయకులు

క్లుప్తంగా

ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం


పాపారావుకు సాయాన్ని అందజేస్తున్న డీపీడీఎఫ్ సభ్యులు

మందస: దున్నవూరు పంచాయతీ పాతపితాళి గ్రామానికి చెందిన యువకుడు పుచ్చ పాపారావు వలస కూలీగా పూణేలో పని చేస్తున్నాడు. ఇటీవల ప్రమాదవశాత్తూ ఆయన చేయి మెషీన్‌లో ఉండిపోవడంతో కట్ అయ్యింది. చికిత్స కోసం పాపారావు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న దున్నవూరు పంచాయతీ డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు రూ.46 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని బాధితుడుకి మంగళవారం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. పేద కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీపీడీఎఫ్ సభ్యులు నూకల హేమసుందరరావు, బత్తిని ఖగేశ్వరరావు, మల్లేన తాతారావు, దున్న రాజు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పక్కా ఏర్పాట్లు

- పలు కేంద్రాలను పరిశీలించిన ఆర్వో నూరుల్ కమర్


కొండభీంపురం పోలింగ్ కేంద్రంలో వసతులపై ఆరా తీస్తున్న నూరుల్ కమర్

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ ఆదేశించారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. కేంద్రాల్లో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, వెలుతురు తదితర సదుపాయాలపై ఆరా తీశారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై సూచనలిచ్చారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఏఆర్‌ఓ బాలమురళీకృష్ణ ఉన్నారు.

నాన్ సిగ్నల్ ఏరియాలో సర్వేపై సిబ్బందికి శిక్షణ


సర్వే సిబ్బందికి శిక్షణ ఇస్తున్న అధికారులు

టెక్కలి: సిగ్నల్ లేని ఏరియాలో భూ సర్వే చేసే విధానంపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. డీఐవోలు కొండలరావు, జనార్దనరావు ఆధ్వర్యంలో శాట్ ల్యాబ్ ఇంజినీర్ కృష్ణసాయి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా సిగ్నల్ లేని ప్రాంతాల్లో డీజీపీఎస్ పరికరాలతో సులువుగా సర్వే చేయవచ్చునని అధికారులు వెల్లడించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్‌ఆర్‌డీ బి.లక్ష్మణరావు, సర్వేయర్లు సూర్యనారాయణ, జోగారావు, చలపతిరావు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం


చిన్నారులకు సాయాన్ని అందజేస్తున్న సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: తేలుకుంచి గ్రామానికి చెందిన మల్లవరపు వెంకటలక్ష్మి ఇద్దరు కుమార్తెలను పోషించలేక ఈ ఏడాది జనవరిలో ఆత్మహత్య చేసుకుంది. దీంతో కుమార్తెలు శరణ్య, లిఖితలు అనాథలైపోయారు. ప్రస్తుతం అమ్మమ్మ వద్ద ఉంటున్నారు. విషయం తెలుసుకున్న సన్యాసిపుట్టుగ గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు రూ. 23 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని చిన్నారులకు మంగళవారం అందజేశారు. త్వరలో పిల్లలు పేరున 'సుకన్య సమృద్ధి యోజన'పేరున ఖాతాను ప్రారంభిస్తామని సభ్యులు తెలిపారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా


వజ్రపుకొత్తూరు రూరల్: రాజీనామా పత్రాన్ని చూపిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: బాతుపురం గ్రామ సచివాలయంలో పరిధిలో సేవలు అందిస్తున్న బాతుపురం, పెదవంక గ్రామానికి చెందిన వలంటీర్‌లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. టీడీపీ నాయకుల తీరుకు నిరసనగా రాజీనామా పత్రాన్ని ఎంపీడీవోకు అందిస్తామని చెప్పారు. తమను గుర్తించి సమాజంలో గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

కాశీబుగ్గ: చినంచల పంచాయతీ గోదారిపురం గ్రామ వలంటీర్ బమ్మిడి దివాకరరావు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని పంచాయతీ వెల్ఫేర్ కార్యదర్శి మురళికి అందజేశారు.

వలంటీర్లపై ఆరోపణలు తగవు

మందస: కరోనా కష్టాల్లో ప్రాణాలకు తెగించాం.. మరణించిన వారి మృతదేహాలు తీసుకెళ్లడానికి కుటుంబ సభ్యులే వెనుకడుగు వేస్తే తాము ఎంతో సాహసం చేసి అంత్యక్రియలు చేశాం.. అతికొద్ది గౌరవవేతనంతో కుల, మత, రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తున్నాం.. స్వచ్ఛందసేవకుల్లాంటి తమపై అసత్య ఆరోపణలు చేయడం తగదని హరిపురం పంచాయతీలోని వలంటీర్లుగా పని చేసిన నెయ్యల కవి, రత్నాల వెంకటేశ్, టేకి రాజేశ్, మావుడెల్లి రాజేశ్, తెలుకల దుర్గ, సింగుపురం ఖగేశ్, ప్రదీప్ అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు సేవ చేస్తున్న తమను అవమానించడం అన్యాయమన్నారు. టీడీపీ చేసిన అవమానానికి నిరసనగా రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిస్వార్థంగా పని చేస్తున్న తమపై అబండాలు వేయడం తగదన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, రోగుల వద్దకు వెళ్లి పింఛన్లు అందజేశామన్నారు. ఒకటో తేదీకే పింఛన్లు అందుకోవాల్సిన లబ్ధిదారులు అయ్యా పింఛన్లు ఇంకా రాలేదా.. అని అడుగుతుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. తమ రాజీనామాలను ఆమోదించాలని అధికారులను కోరారు.


రాజీనామా చేసి మాట్లాడుతున్న హరిపురం గ్రామ వలంటీర్లు

అనుమతి తప్పనిసరి


సమావేశంలో మాట్లాడుతున్న నూరుల్ కమర్

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులకు సంబంధించి ప్రచారాలు, బహిరంగ సభలు, వాహనాల వినియోగంపై ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ స్పష్టం చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్, ప్రచారాలకు అనుమతులు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల తరఫున ప్రచారానికి కచ్చితంగా అనుమతులు తీసుకోవాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సుదర్శన్ దొర స్పష్టం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని తన చాంబర్‌లో అన్ని పార్టీల రాజకీయ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వివిధ పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఇతర నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎటువంటి ప్రచారానికైనా దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోగా అనుమతులు ఇస్తామని, వివరాలన్నీ సక్రమంగా ఉంటే 24 గంటల్లో కూడా అనుమతులు జారీ చేస్తామన్నారు. సువిధ యాప్‌లో గానీ, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు సమర్పించాలని సూచించారు. కంచిలి వైఎస్సార్‌సీపీ ఎంపీపీ పైలా దేవదాసురెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, లద్దూ కేశవపాత్రో, టీడీపీ కౌన్సిలర్ ఆశి లీలారాణి, సదానందరౌళో, ఎం.చక్రవర్తిరెడ్డి పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో సుదర్శన్‌దొర

ఓటు మన హక్కు

ఇచ్ఛాపురం రూరల్: ఓటు మనందరి హక్కు అని వైఎస్సార్ క్రాంతి పథం సీసీ డి.మోహనరావు అన్నారు. బిర్లంగి, మశాఖపురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ఓటర్లకు అవగాహన సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని, అదే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలతో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు.

మందస: ప్రతీ ఓటరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు కోరారు. సిద్దిగాంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహనా కార్యక్రమం జరిగింది. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తప్పక ఓటును వినియోగించుకోవాలన్నారు.మహిళలతో ర్యాలీ నిర్వహించారు. వీఓఏ బొంగి లక్ష్మి పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం రూరల్: అవగాహన కల్పిస్తున్న సీసీ మోహనరావు

కోటబొమ్మాళి: ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి.లచ్చపాత్రుడు, ఎంపీడీవో వై.పద్మజ అన్నారు. కోటబొమ్మాళి, కొత్తపేట, మంచాలపేట గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కోసం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. డీవో కె.రాము, ఆర్‌ఐ శివరామక్రిష్ణ, వీఆర్వోలు పి.అఖిల్, కూర్మారావు, సర్వేయర్ మెట్ట సుమలత, మహందాత ఉన్నారు.



మందస: ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ


కోటబొమ్మాళి: రెవెన్యూ సిబ్బంది బైక్ ర్యాలీ

ఘనంగా చింతామణి అమ్మవారి సంబరం


అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం.. కవిటిలోని చింతామణి అమ్మవారికి మంగళవారం వివిధ గ్రామాలకు చెందిన భక్తులు మొక్కుబడులు తీర్చేక్రమంలో భాగంగా సంబరాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపంగా భావించే గజముద్దను కాళీమాత వేషధారణలతో మేళతాళాలతో బాజాభజంత్రీలతో ఊరేగించారు. కవిటి గ్రామశివారులోని ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రసాద వితరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో కంచమ్మతల్లి సంబరం


సంబరంలో ఆటో యూనియన్ సభ్యులు

కంచిలి: కంచిలిలోని కంచమ్మతల్లి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కంచమ్మతల్లి అమ్మవారి సంబరాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ కూడలి నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా అమ్మవారి ప్రతిరూపమైన గజముద్దను, కాళికా వేషధారణతో కలిసి ఊరేగించారు. ఆటో యూనియన్ సభ్యులంతా కుటుంబాలతో సహా హాజరయ్యారు.

నింభాషిణి అమ్మవారికి కుంకుమపూజలు


కుంకుమపూజల్లో మహిళలు

సోంపేట: సోంపేట పట్టణ దేవతగా కొలువై ఉన్న నింభాషిణి అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం కుంకుమ పూజలు నిర్వహించారు. బంకుపల్లి సురేశ్‌శర్మ వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సోంపేట పరిసర గ్రామాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. సోంపేట పోలీసులు బందోబస్తు చేపట్టారు.

టీ దుకాణం దగ్ధం

సోంపేట: బారువ మేజర్ పంచాయతీ స్టేట్ బ్యాంక్ సమీపంలో ఉన్న బోటో కృష్ణకు చెందిన టీ దుకాణం మంగళవారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో దగ్ధమైంది. విద్యుత్ తీగ తెగి పడి షార్ట్‌సర్క్యూట్‌తో కాలిపోయినట్లు భావిస్తున్నారు. సోంపేట అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో సుమారు రూ. 30 వేలు ఆస్తినష్టం జరిగినట్లు అంచనా వేశారు.

పచ్చదనంపై చైతన్యం తేవాలి

టెక్కలి: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు నాటే విధంగా చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలని అసోం సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్.ఎల్.రాజు సూచించారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మంగళవారం ఆయన గెస్ట్ లెక్చరర్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు ప్రాణ వాయువు అందజేయడానికి ఇప్పటి నుంచి విద్యార్థులంతా చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, వృక్షశాస్త్ర అధ్యాపకుడు డి.వాసుబాబు, ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎస్.ఎల్.రాజు

టీడీపీ నాయకులకు బుద్ధి చెప్పాలి

- వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు

టెక్కలి: టీడీపీ నాయకులకు రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతీ కుటుంబానికి నేరుగా ఇంటికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని దీన్ని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు తట్టుకోలేక ఇప్పుడు పింఛన్‌దారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ నెపంతో పింఛన్‌దారులను ఇబ్బందులకు గురి చేయడానికి చంద్రబాబు కుట్రలు చేశారన్నారు. ఇందులో భాగంగానే వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయవద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారన్నారు. గత ఎన్నికల్లో ప్రజలంతా చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పినప్పటికీ బుద్ధి రాలేదని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో పింఛన్‌దారులతో పాటు సామాన్య ప్రజలు కొట్టే ఓటు దెబ్బతో చంద్రబాబుతో పాటు ఆ పార్టీ నాయకుల చిరునామా గల్లంతు కావడం ఖాయమన్నారు.

క్రమశిక్షణను అలవర్చుకోవాలి

కంచిలి:

క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈవోలు సప్పటి శివరాంప్రసాద్, కుంబి చిట్టిబాబు అన్నారు. కత్తివరం ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం, విద్యార్థుల వీడ్కోలు సభను మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంఈవోలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు దుశ్శాలువలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను, సామాజిక స్పృహ కలిగించే నాటికలను ప్రదర్శించారు.


ఎంఈవోలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

6 నుంచి మంత్రి సీదిరి ఎన్నికల ప్రచారం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఈ నెల ఆరో తేదీ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారు. ఈ విషయాన్ని మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం విడుదలైన ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి స్వగ్రామమైన వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామం నుంచి ప్రచారాన్ని ప్రారంభిస్తారు.

నవోదయకు విద్యార్థుల ఎంపిక


ఇచ్ఛాపురం రూరల్: అశ్రిత, వందనలను అభినందిస్తున్న సన్యాసిపుట్టుగ ఉపాధ్యాయులు


హత్‌హాసన్


మహిత్‌రెడ్డి

వజ్రపుకొత్తూరు: అమలపాడు గ్రామానికి చెందిన కారాడ హత్‌హాసన్, ఉద్దానం రామక్రిష్ణపురం గ్రామానికి చెందిన చింత అలేఖ్య నవోదయ పాఠశాలకు ఎంపికయ్యా రు. ఉద్దానం రామక్రిష్ణాపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో వీరు ఐదో తరగతి చదివారు. విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం పి.కిశోర్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇచ్ఛాపురం రూరల్: సన్యాసిపుట్టుగ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన బూరెల్లి అశ్రిత, ఈదుపురం (ఆర్) ప్రాథమిక పాఠశాలకు చెందిన కంబాల మహిత్‌రెడ్డి నవోదయకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు దడ్ల పద్మావతి, కె.చంద్రశేఖరరెడ్డి తెలిపారు. అలాగే సన్యాసిపుట్టుగ పాఠశాలకు చెందిన బడగల వందన ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు.